www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 98 | హైదరాబాద్ | శుక్రవారం | 27-06-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు ఏం చేస్తున్నట్లు: కేటీఆర్

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:** మెట్రో విస్తరణకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది భాజపా ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వారంతా ఎవరికోసం పని చేస్తున్నారని విమర్శించారు. ''గుజరాత్‌కు రూ.2లక్షల కోట్ల విలువైన బుల్లెట్ ట్రైన్ ఇచ్చుకున్నారు. హైదరాబాద్‌కు కనీసం మెట్రోరైలు ప్రాజెక్టు కూడా ఇవ్వరా?'' అని నిలదీశారు.



## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ తీపికబురు

పాత, కొత్త మెడికల్ బిల్లులకు మోక్షం.. రూ.180 కోట్లు విడుదల

నిధుల విడుదలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సుమారు 26,519 మందికి ప్రయోజనం చేకూరనుందని వెల్లడి

ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల హర్షం



# హామీలపై ఎక్కడ చర్చ పెడదాం?

**రైతులకు 12 వేల బాకీ సంగతేంది?**

**మీ పాలన ప్రజలకు అర్థమైంది.. రేవంత్ పందేళ్లు కాంగ్రెస్ విత్తేలేకుండా చేస్తుండు**

రైతులకు 12 వేల బాకీ సంగతేంది?

ముందు దీనిపై సమాధానం చెప్పండి

అబద్ధాల్లో మహేశ్‌కు మార్ నంబర్2

బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు

బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నేతల చేరిక



**హైదరాబాద్ మే 24(సిద్దిపేట పవర్):** 'కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు పోయిన వానకాలం, యాసంగికి సంబంధించి రూ.12 వేలు బాకీ పడింది.. ముందు దీనికి సమాధానం చెప్పకుండా పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మాటమాటకు చర్చకు పోదామంటూ దుంకుతున్నడు. ఏ టీవీలో కూర్చుందామో? ఎక్కడ మాట్లాడదామో చెప్పు?' అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పీసీసీ అధ్యక్షుడికి సవాల్ విసిరారు. అబద్ధాలు ఆడడంలో నంబర్‌వన్ సీఎం రేవంత్‌రెడ్డి అయితే, మహేశ్‌కుమార్‌గౌడ్ నంబర్2 అని, ఆ ఇద్దరికీ అబద్ధాలు ఆడటంలో ఆస్కార్ ఇచ్చినా తక్కువేనని ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో

...మిగతా 2లో

## పీయూలో పైసలిస్తేనే భోజనం!

పీజీ, ఫార్మసీ బాయ్స్ హాస్టల్స్‌లో నిండుకున్న సరుకులు

డిపాజిట్ చెల్లించాలంటూ విద్యార్థులపై అధికారుల ఒత్తిడి

ఒకపూట తిని, మరో పూట పస్తులుంటున్న పేద విద్యార్థులు

భోజనం బాగాలేదంటూ 3గంటలపాటు పీయూ ఎదుట బైఠాయింపు




# రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి..

సీఎం రేవంత్ రెడ్డికి 'అవినీతి చక్రవర్తి' బిరుదు ఇస్తున్నామని ప్రకటన

ఏడాదిన్నరలోనే 2 లక్షల కోట్ల అప్పు.. ఆ డబ్బు ఏంచేశారని నిలదీసిన ఎమ్మెల్సీ

**చంద్రబాబు, రేవంత్ రెడ్డిల భేటీ తర్వాతే బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని ఆరోపణ**



# గోల్కొండపై తొలి బోనం..

# ఆషాఢ బోనాలకు భక్తి శోభ ఆరంభం!

గోల్కొండ కోటపై జగదాంబిక ఎల్లమ్మకు తొలి బోనం

ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల సమర్పణ

పోతరాజులు, నృత్య బృందాలతో ఊరేగింపు..

భక్తి శోభతో బోనాల ఆరంభం



## ఎస్సీఓ భేటీలో భారత్ సంచలనం

- చైనాలో ఎస్సీఓ రక్షణ మంత్రుల భేటీలో కీలక పరిణామం
- ఉగ్రవాదంపై విభేదాలతో ఉమ్మడి ప్రకటనపై భారత్ సంతకానికి నిరాకరణ
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని విధానంగా వాడుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ విమర్శ
- పహల్గామ్ దాడిని ప్రస్తావించిన రక్షణ మంత్రి, పాక్‌కు పరోక్ష చురకలు
- తీవ్ర భిన్నాభిప్రాయాలతో అసలు ఉమ్మడి ప్రకటన జారీనే చేయని ఎస్ సీఓ
- చైనా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ ద్వైపాక్షిక చర్చలు, సైనిక హాట్‌లైన్‌పై ప్రస్తావన



## డ్రగ్స్ రాష్ట్రాన్ని కబళించకుండా అందరం కృషి చేయాలి

రోజురోజుకూ పెరిగిపోతున్న డ్రగ్స్ వ్యసనం

నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోంది : సీతక్క



## ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రయత్నిస్తా

ఈ మూడేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్న జగ్గారెడ్డి

మరో ఐదేళ్లు కూడా సీఎం అయ్యేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని వెల్లడి

తొమ్మిదేళ్ల తర్వాత తాను సీఎం అయ్యేందుకు కృషి చేస్తానన్న జగ్గారెడ్డి

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపాటు

లిక్కర్ స్కాంలో వందల కోట్లు కవితకు ఎక్కడివి అని ప్రశ్న



**హైదరాబాద్ జూన్ 26(సిద్దిపేట పవర్):** తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన చర్చకు తెరలేపారు. ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను పరోక్షంగా వెల్లడిస్తూనే, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన పలు

...మిగతా 2లో

# ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రయత్నిస్తా

**మొదటిపేజీ తరువాయి**

ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**సీఎం పదవిపై జగ్గారెడ్డి మనోగతం**

ముఖ్యమంత్రి పదవి గురించి జగ్గారెడ్డి మాట్లాడుతూ, వచ్చే మూడేళ్లు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటారని, ఆ తర్వాత ఐదేళ్ల కాలానికి కూడా ముఖ్యమంత్రి కావడానికి ఆయన ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. అయితే, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయిన తర్వాత తానూ ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రయత్నిస్తానని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఆ సమయంలో తన అభ్యర్థిత్వాన్ని ప్రజల ముందు ఉంచుతానని ఆయన వ్యాఖ్యానించారు.

**కవిత వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న వ్యాఖ్యలపై జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కవిత ప్రతి విషయాన్ని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నా బయటకు వచ్చినా పెద్ద తేడా ఏమీ ఉండదని అన్నారు. కవిత మాట్లాడే మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని విమర్శించారు. సాధారణంగా తండ్రి రాజకీయ వారసత్వం కుమారుడికి వస్తుందని, ఒకవేళ కుమారుడు లేకపోతే కుమార్తెకు అవకాశం దక్కవచ్చని వ్యాఖ్యానించారు.



తాము స్పందించే స్థాయి నాయకురాలు కవిత కాదన్నది తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత ఎందుకు ఇంత పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాన ప్రాధాన్యత కలిగిన నేతలని, వారు రాజకీయంగా ఒకరినొకరు విమర్శించుకుంటే అర్థం ఉంటుందని తెలిపారు.

తమ గురించి కవిత అనవసరంగా ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. "హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకు ఈ పంచాయితీ ఎందుకు?" అని నిలదీశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం వ్యవహారంలో కవిత ప్రమేయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ స్కాంలో పెట్టుబడులు పెట్టడానికి కవితకు ఇన్ని వందల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.

# రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి..

- సీఎం రేవంత్ రెడ్డికి 'అవినీతి చక్రవర్తి' బిరుదు ఇస్తున్నామని ప్రకటన
- ఏడాదిన్నరలోనే 2 లక్షల కోట్ల అప్పు.. ఆ డబ్బు ఏంచేశారని నిలదీసిన ఎమ్మెల్సీ
- చంద్రబాబు, రేవంత్ రెడ్డిల భేటీ తర్వాతే బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని ఆరోపణ

**హైదరాబాద్ జూన్ 26(సిద్దిపేట పవర్):**

మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ ప్రాజెక్టులు నిర్మించారని, ఇందుకోసం ఆయన అప్పులు చేశారని, ఆ అప్పులను తన హయాంలోనే తిరిగి చెల్లించారని ఆమె తెలిపారు. ఈ రోజు ఉదయం జూబ్లీహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల మేర అప్పు చేసిందని కవిత ఆరోపించారు. ఇంత భారీగా అప్పులు చేసినా సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మరి ఆ డబ్బంతా ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు.

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ జరిగిన తర్వాతే ఏపీలోని బనకచర్ల ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని కవిత ఆరోపించారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడేందుకు భయపడి బనకచర్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ బిర్యానీ తినిపించి బనకచర్ల నీళ్లను చంద్రబాబుకు అప్పగిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ గతంలోనే "ఆంధ్రా బిర్యానీ" గురించి చెప్పారని గుర్తుచేశారు.

బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మెగా కంపెనీకి లబ్ధి చేకూర్చేందుకే దీనిని నిర్మిస్తున్నారని కవిత మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆంధ్రాలో మేధావులు కూడా సమావేశమయ్యారని కవిత తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి "అవినీతి చక్రవర్తి" అనే బిరుదు ఇస్తున్నామని, ఆయన అవినీతిపై జాగృతి ఆధ్వర్యంలో ఒక బుక్‌లెట్ ప్రచురించి రాష్ట్రవ్యాప్తంగా పంచుతామని కవిత ప్రకటించారు.

18 నెలల పాలనలో రెండు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ అప్పులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము తెచ్చిన అప్పులతో కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ కడుతున్నామని సీఎం అంటున్నారని, కానీ రెండు లక్షల కోట్లు అప్పు చేసినా పింఛన్లు, మహాలక్ష్మి పథకం సరిగా అమలు కావడం లేదని విమర్శించారు. కేసీఆర్ ఆర్ఈసీ వద్ద అప్పులు తెచ్చి ప్రాజెక్టులు కట్టారని, ఆ అప్పులను తిరిగి చెల్లించారని, ఆర్ఈసీ సంస్థ కేసీఆర్ ప్రభుత్వానికి 'ఏ' గ్రేడ్ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఆర్ఈసీకి కట్టాల్సిన రూ.1,320 కోట్లను జూన్ 28 లోపు చెల్లించాలని, లేకపోతే రాష్ట్రాన్ని డిఫాల్ట్‌గా ప్రకటిస్తామని ఆర్ఈసీ లేఖ రాసిందని కవిత పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రగతి అజెండా నుంచి పోలవరం ప్రాజెక్టు చర్చను తొలగించిందని కవిత విమర్శించారు. భద్రాచలం రాముడు ముంపునకు గురవుతున్నా, తెలంగాణలోని 8 మంది బీజేపీ ఎంపీలు నోరు మెదపడం లేదని దుయ్యబట్టారు. భద్రాచలం వద్ద ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని డిమాండ్ చేశారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మెగా, పొంగులేటి కంపెనీలు దక్కించుకున్నాయని, పనులు ప్రారంభం కాకముందే ఆ కంపెనీలకు అడ్వాన్స్‌లు చెల్లించారని ఆమె ఆరోపించారు.



## ఎరువుల షాపు పై టాస్క్ ఫోర్స్ దాడులు.

**నర్సంపేట, జూన్26(సిద్దిపేట పవర్):** నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ సుధీర్ ఎరువుల షాపు పై గురువారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా కలిగి ఉన్న రూ. 14, 95, 993 విలువ చేసే, గడువు ముగిసిన ఎరువులు, పురుగు మందులు స్వాధీనం చేసుకుని.. షాపు యజమాని దేవా సుధీర్ బాబు పై కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న సొత్తును, నిందితులను తదుపరి చర్యల కోసం నల్లబెల్లి పోలీసులకు అప్పగించారు.



# హామీలపై ఎక్కడ చర్చ పెడదాం?

**మొదటిపేజీ తరువాయి**


బుధవారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్‌పాటిల్‌తోపాటు పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన హరీశ్‌రావు మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో నాట్ల సమయంలో రైతుబంధు డబ్బులు వేస్తే, కాంగ్రెస్ మాత్రం ఓట్ల సమయంలో డబ్బులు వేస్తుందని విమర్శించారు. కేసీఆర్ రైతుబంధు ప్రారంభించినప్పుడు ఓట్లు ఉండెనా? కేసీఆర్ గెలిచాక రైతులకు ఏంచేస్తే బాగుంటుందని ఆలోచించి రైతుబంధు పథకం తెచ్చి రైతుల కుటుంబాల్లో ఆనందం నింపారని గుర్తుచేశారు. ఓట్ల కోసం ఏనాడూ ఆయన ఆలోచించలేదని గుర్తుచేశారు. వీటిని మరిచి అబద్ధాలు ఆడటంలో సీఎం, పీసీసీ అధ్యక్షుడు పోటీపడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం 18నెలల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు.

ఈ 18 నెలల కాలంలోనే ప్రజలకు కాంగ్రెస్ అంటే ఏమిటో అర్థమైందని, రాష్ట్రంలో ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలి.. కేసీఆరే కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. పేనుకు పెత్తనమిస్తే అన్న విధంగా రేవంత్‌రెడ్డి ఇష్టానుసారంగా పనిచేస్తూ మల్ల పదేండ్ల దాకా రాష్ట్రంలో కాంగ్రెస్ విత్తనం కూడా పుట్టకుండా చేస్తున్నారని దెప్పిపొడిచారు. కాంగ్రెస్ చెప్పే చిల్లర ఉపన్యాసాలను ప్రజలు నమ్మరని లోకల్‌బాడీ ఎన్నికలు పెడితే ఘోరంగా ఓడిపోతామనే భయంతో ఎన్నికలు పెట్టడంలేదని చెప్పారు. 18 నెలల పాలనలో ఒక్క పాజెక్టునైనా పూర్తిచేశారా? ఒక్క ఎకరాకు నీళ్లిచ్చారా? అని నిలదీశారు.

**బీఆర్ఎస్ అంటే సర్కార్‌కు భయం**

ప్రజా సమస్యలను ప్రస్తావిద్దామంటే అసెంబ్లీని సరిగా నడపడం లేదని, వారానికి మించి సభను నడిపే పరిస్థితిలేదని హరీశ్‌రావు తెలిపారు. సమస్యలపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందనే భయంతో పారిపోతున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి దమ్ముంటే 40రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని, మీ ప్రశ్నలకు సమాధానం చెప్పేందుకు ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సరిపోతారని స్పష్టంచేశారు. రాబోయే ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మండల, జిల్లా పరిషత్‌లు గెలవాలని అందరం కలిసి ఐక్యతతో ముందుకుపోదామని పిలుపునిచ్చారు.



# పీయూలో పైసలిస్తేనే భోజనం!

- పీజీ, ఫార్మసీ బాయ్స్ హాస్టల్స్‌లో నిండుకున్న సరుకులు
- డిపాజిట్ చెల్లించాలంటూ విద్యార్థులపై అధికారుల ఒత్తిడి
- ఒక పూట తిని, మరో పూట పస్తులుంటున్న పేద విద్యార్థులు
- భోజనం బాగాలేదంటూ 3గంటలపాటు పీయూ ఎదుట బైఠాయింపు

**మహబూబ్‌నగర్ జూన్ 26(సిద్దిపేట పవర్):**

పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. వేసవి సెలవులు ముగిశాక పీయూలో ఈనెల 16 నుంచి తరగతులు ప్రారంభమైనా అధికారులు ఇప్పటి వరకు వసతి గృహాల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించలేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబగద్వాల, నారాయణపేట, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, జిల్లాలకు చెందిన విద్యార్థులు కూడా పీయూలో చదువుతున్నారు. వసతి గృహాల్లో సరుకులు నిండుకోవడం.. డిపాజిట్ చెల్లిస్తే సరైనా భోజనం అంటూ అధికారులు అంటుండటంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. సీనియర్ల అద్దె గదులు, బంధువుల ఇండ్లలో, మరికొందరు పీయూ వసతి గృహాల్లోనే తలదాచుకుంటూ ఒక పూట తిని, మరో పూట పస్తులుంటూ నానా పాట్లు పడుతున్నారు.

**తప్పని అదనపు భారం**

పీయూలో విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి నెలా రూ.2,100 చొప్పున భోజన బిల్లు అందిస్తున్నది. మేనేజ్‌మెంట్ హాస్టల్ పేరిట అధికారులు వసతి భోజన నిర్వహణ బాధ్యత విద్యార్థులకే అప్పగించారు. ఒక్కో విద్యార్థికి సరాసరి నెలకు రూ.25003వేలకు పైబడి ఖర్చు వస్తున్నది. ప్రభుత్వం అందించే రూ.2100కు అదనంగా రూ.400 నుంచి రూ.వెయ్యి వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్కన అధికారులు మెస్ బిల్లుల పేరిట విద్యార్థుల నుంచి ఏటా అడ్వాన్స్‌గా రూ.5వేల నుంచి రూ.10వేల వరకు కట్టించుకుంటున్నారు. ఈ సంవత్సరంలో అడ్వాన్స్ చెల్లించే పరిస్థితి లేదని, తాము త్వరలో చెల్లిస్తామని విద్యార్థులు అధికారులను వేడుకుంటున్నా.. ఏ మాత్రం కనికరించడంలేదని విద్యార్థి సంఘాల నాయకులు వాపోతున్నారు. రూ.25లక్షల నుంచి రూ.28లక్షలు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు 7080 శాతం మంది విద్యార్థులు డిపాజిట్ చెల్లించారని, 20 శాతం మంది మాత్రమే పెండింగ్ పెట్టారని, అవి కడితే రూ.లక్ష లేదా 2లక్షలు మాత్రమే అవుతాయని తెలిపారు. దానికి పేద విద్యార్థులపై ఇలా ఒత్తిడి తీసుకురావడం సరైనది కాదని మండిపడుతున్నారు. అధికారుల తీరుతో పేద విద్యార్థులు పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొన్నదని వాపోతున్నారు. అధికారులు వెంటనే స్పందించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

**పీయూ ఎదుట విద్యార్థుల నిరసన**

అసమర్థ పాలనలో పాలమూరు యూనివర్సిటీ వసతిగృహ విద్యార్థులందరం అర్ధాకలితో అలమటిస్తున్నామని, తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీ ప్రధాన ముఖద్వారం ఎదుట విద్యార్థులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పీయూ నుంచి మహబూబ్‌నగర్ కలెక్టరేట్ వరకు కాలి నడకన వెళ్లి కలెక్టర్ విజయేందిరబోయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. పాలమూరు యూనివర్సిటీ వసతిగృహాల నిర్వహణ రోజురోజుకి దిగజారి పోతుందని మండిపడ్డారు. పదిరోజులుగా ఉడికీ ఉడకని అన్నం, నీళ్లచారు, కారం మెతుకులతో కాలం వెళ్లదీస్తూ కడుపునొప్పితో కష్టాల పాలవుతున్నామని వాపోయారు. భోజనం బాగాలేదంటూ 3గంటల పాటు పీయూ ఎదుట బైఠాయించినా పట్టించుకునే దిక్కులేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.




# ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ తీపికబురు

- పాత, కొత్త మెడికల్ బిల్లులకు మోక్షం.. రూ.180 కోట్లు విడుదల
- నిధుల విడుదలకు ఆమోదం తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సుమారు 26,519 మందికి ప్రయోజనం చేకూరనుందని వెల్లడి
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల హర్షం

**మహబూబ్‌నగర్ జూన్ 26(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఓ శుభవార్త అందించింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులకు సంబంధించిన నిధులను విడుదల చేసింది. మొత్తం రూ.180.30 కోట్ల విలువైన వైద్య బిల్లుల బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపశమనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల ఇబ్బందులను



దృష్టిలో పెట్టుకుని ఈ నిధులను విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన బకాయిలతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న వైద్య బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. ఈ పెండింగ్ బకాయిలను విడుదల చేయడం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ చర్య ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

# డ్రగ్స్ రాష్ట్రాన్ని కబళించకుండా అందరం కృషి చేయాలి

- రోజురోజుకూ పెరిగిపోతున్న డ్రగ్స్ వ్యసనం
- నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క
- డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోంది : సీతక్క

**హైదరాబాద్ జూన్ 26(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. "ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూల్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి," అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు.

డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు



- సమాజానికే ప్రమాదం" అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. "ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి," అని అన్నారు.

ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. "ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి" అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

# ఎస్సీఓ భేటీలో భారత్ సంచలనం

- చైనాలో ఎస్సీఓ రక్షణ మంత్రుల భేటీలో కీలక పరిణామం
- ఉగ్రవాదంపై విభేదాలతో ఉమ్మడి ప్రకటనపై భారత్ సంతకానికి నిరాకరణ
- కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని విధానంగా వాడుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ విమర్శ
- పహల్గామ్ దాడిని ప్రస్తావించిన రక్షణ మంత్రి, పాక్‌కు పరోక్ష చురకలు
- తీవ్ర భిన్నాభిప్రాయాలతో అసలు ఉమ్మడి ప్రకటన జారీనే చేయని ఎస్ సీఓ
- చైనా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ ద్వైపాక్షిక చర్చలు, సైనిక హాట్‌లైన్‌పై ప్రస్తావన

**హైదరాబాద్ జూన్ 26(సిద్దిపేట పవర్):**

అంతర్జాతీయ వేదికపై ఉగ్రవాదం విషయంలో తన దృఢ వైఖరిని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ మరోసారి నిష్కర్షగా చాటుకుంది. చైనాలోని కింగ్‌డావో నగరంలో గురువారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై రూపొందించిన ఉమ్మడి ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలు భారత ప్రయోజనాలకు, వైఖరికి విరుద్ధంగా ఉండటంతో, దానిపై సంతకం చేయడానికి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఆ ప్రతిపాదనల పత్రాలను పరిశీలిస్తూ పెన్ను పక్కన పెట్టేశారు. ఈ నిర్ణయం, ఉగ్రవాదంపై, ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ ఎంతటి కఠిన వైఖరిని అవలంబిస్తుందో ప్రపంచానికి స్పష్టం చేసింది.

సమావేశానంతరం విడుదల చేయాలని భావించిన ఉమ్మడి ప్రకటన ముసాయిదాలో, ఇటీవలే జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో, పాకిస్థాన్ పదేపదే ఆరోపిస్తున్న బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ కార్యకలాపాల గురించి పరోక్షంగా ప్రస్తావించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిందని సమాచారం. ఉగ్రవాద అంశంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, చివరికి ఎస్ సీఓ ఎలాంటి ఉమ్మడి ప్రకటనను జారీ చేయకుండానే సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో చైనా, రష్యా, పాకిస్థాన్‌తో పాటు ఎస్సీఓలోని పది సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు.

సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంలో భాగంగా మార్చుకుని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణనిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ, ఇది పాకిస్థాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ దుశ్చర్యేనని ఆయన స్పష్టం చేశారు. "ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులను ఎస్ సీఓ సమష్టిగా నిలదీయాలి. శాంతి, శ్రేయస్సు అనేవి ఉగ్రవాదంతో కలిసి మనుగడ సాగించలేవు" అని ఆయన ఉద్ఘాటించారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎవరు, ఏ ఉద్దేశంతో చేసినా అవి నేరపూరితమైనవేనని, వాటిని సమర్థించరాదని ఆయన పిలుపునిచ్చారు.

ఈ చైనా పర్యటనలో భాగంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సైనిక హాట్‌లైన్‌ను పునరుద్ధరించడం సహా పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గల్వాన్ ఘర్షణల అనంతరం భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.





## జగదేవపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి కె. నరసింహులు

- వర్టికల్ వారిగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలి
- రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు సమాచారాన్ని సేకరించాలి
- విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి
- అంకితభావంతో విధులు నిర్వహించాలి
- ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి
- గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి



సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం : సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి.పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి నరసింహులు మాట్లాడుతూ ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగు పరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. కేడీలు డిసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణ లో అలసత్వం వహించవద్దని తెలిపారు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు. ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్, ఏఎస్ఐ రమణారెడ్డి, సుభాష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన ద్వారానే టీబి నిర్మూలన

- అవగాహన ద్వారానే టీబి నిర్మూలన
- రాజగోపాలపేట పిహెచ్ సి హెచ్ఈఓ స్వామి
- నంగునూరు మండలం పాలమాకుల లో వైద్య పరీక్షలు

**నంగునూరు, జూన్ 26, సిద్దిపేట పవర్:**







అవగాహన ద్వారానే టిబి వ్యాధిని నివారించవచ్చని రాజగోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ ఇ ఓ స్వామి అన్నారు. గురువారం నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో టీబీ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రెండు వారాల మించి దగ్గు ఉన్నట్లయితే టీబి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మధుమేహం, హైపర్ టెన్షన్ పేషెంట్లకు ప్రభుత్వమే ఉచితంగా మందులు సరఫరా చేస్తుందని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే వెంటనే స్థానిక ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి బిపి షుగర్ పరీక్షలు చేశారు. అనుమానిత కేసులను గుర్తించి వారికి ఎక్స్ రే, తెమడా పరీక్షల కోసం 102 వాహనంలో సిద్దిపేట జిజిహెచ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ శ్రీనివాస్, టీబి యూనిట్ సూపర్వైజర్ రాజు, హెల్త్ అసిస్టెంట్లు మహేందర్, లింగం గౌడ్, ఏఎన్ఎం జ్యోతి, ఆశ వర్కర్లు మన్నెమ్మ ,బాల్ లక్ష్మి, కవిత, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో ముద్రించాలీ

- ప్రధానికి లక్ష పోస్ట్ కార్డ్ పంపిస్తాం
- డా జేరిపోతుల పరశురామ్

**సిద్దిపేట పవర్:**

ఆర్బీఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని కరెన్సీ పై అంబేద్కర్ సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ దేశవ్యాప్త లక్ష పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని ఈనెల 23న ఉస్మానియా యూనివర్సిటి ఆర్ట్స్ కళాశాల నుండి ప్రారంభమై ఈరోజు సిద్ది పేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రం డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది దళిత బహుజన సంఘాల నాయకులు స్వాగతం పలికి ఈ అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాల వేసి ఈ సందర్భంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ 1921లో ఇంపిరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు డా బి ఆర్ అంబేద్కర్ రూపాయి దాని సమస్య పరిస్కార మార్గం అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్,సైమన్ కమిషన్ బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల ఇది వాస్తవం అని గ్రహించి 1935 ఏప్రిల్ 1 రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా ఏర్పడ్డది అంటే నాడు అంబేద్కర్ లేకుంటే నేడు అర్బీఐ లేదుఅని అన్నారు జిల్లా వ్యాప్తంగా 500 మంది తో పోస్ట్ కార్డ్స్ పోస్ట్ భాక్స్ లో వెయ్యడం జరిగింది జాతీయ జండ రూపాకల్పన కమిటీ ఏర్పడ్డరోజు జాతీయ జండాలో అశోక చక్రం పెట్టిన రోజు జూన్ 23 నుండి 26 జనవరి 2026 వరకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి లక్ష మంది తో పోస్ట్ కార్డ్ ఉద్యమం జరుగుతుందని అన్నారు ఈయొక్క కార్యక్రమం లో కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జిల్లా కన్వీనర్ మేడిపల్లి చందు చేర్యాల మాజీ మున్సిపల్ సభ్యులు మంగోలు చంటి వీరన్న పేట మాజీ సర్పంచ్ వల్లూరి శ్రీనివాస్ మాల మాహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బుట్టి సత్య నారాయణ,యం ఆర్ పి యస్ సనువాల ప్రసాద్, టి యం ఆర్ పి యస్ అధ్యక్షులు భూమిగారి రాజేందర్, మాల మహానాడు మండల నాయకులు కమలాపురం కిష్టయ్య,పాకనాటి భాస్కర్, శ్రీరామ్ వెంకటేష్ మద్దూరు కనకయ్య తదితరులు పాల్గొన్నారు .






## యువత మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు

**జగదేవపూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం మునిగడప గ్రామంలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జగదేవపూర్ సబ్ఇన్స్పెక్టర్ బి.చంద్ర మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు చాలా మంది యువత సరదాగా మొదలు పెట్టి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని చిన్న వయసులోనే తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా గంజాయి మద్యం వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడటం కొంతమంది మత్తు కోసం ఇంజక్షన్లు కూడా వాడుతున్న పరిస్థితి చాలా భయానకమని ఆయన అన్నారు. ఇటువంటి అలవాట్లను నిరోధించేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చురుకైన పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు "సే నో టూ డ్రగ్స్" అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## మోడల్ స్కూల్లో డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 26 జూన్: ప్రతినిధి**

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాల లచ్చపేటలో గురువారం దుబ్బాక కోర్టు జడ్జి ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ప్రధాన వక్తగా విచ్చేసిన జడ్జి జితేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చెడు స్నేహాలు మత్తు పదార్థాలను అలవాటు చేస్తాయని, తద్వారా జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని వాటికి దూరంగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా దుబ్బాక పట్టణ ఎస్ఐ గంగరాజు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంజీవరెడ్డి కూడా పాల్గొని డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే పరిణామాలను,భవిష్యత్తును ఉత్తమంగా ఎలా తీర్చిదిద్దుకోవాలో విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమాన్ని తమ పాఠశాలలో నిర్వహించడం పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బుచ్చిబాబు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.




## బెస్ట్ అవలెబుల్ ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి.

**జిల్లా అడిషనల్ కలెక్టర్ కు డిబిఎఫ్ విన్నపం**

సిద్దిపేట జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పథకం కింద విద్యార్థులకు చెల్లించాల్సిన దాదాపు 3 కోట్ల ఫీజు బకాయిలను చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ బృందం సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ అమీద్ కు విన్నవించారు. గురువారం డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అద్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ జిల్లాలో 8 ప్రవేట్ పాఠశాలలో బెస్ట్ అవలెబుల్ పథకం కింద డే స్కాలర్, రెసిడెన్షియల్ లో 578 విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి గత మూడు సంవత్సరాలు ఫిజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు నరకయాతన పడుతున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు గడుస్తున్నా నేటికి పిల్లలను పాఠశాలలో చేర్చుకొకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. ఫీజులు చెల్లించాలని పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులను విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారన్నారు. విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో పాఠ్య, నొట్ పుస్తకాలను నేటికి అందజేయలేదు. బెస్ట్ అవైలేబుల్ పథకం కింద కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలలకు 3 కొట్ల పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే చెల్లించి, గత సంవత్సరం పిల్లలను తిరిగి అడ్మిషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకొవాలని కోరారు. పాఠ్యపుస్తకాలకు పాఠశాలల యాజమాన్యాలు 5వేలకు పైగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ లోని సాయి జిడిఅర్ లో చదువుతున్న కొంతమంది విద్యార్థుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు కాకపొవడంతో ప్రభుత్వం ఫీజులు చెల్లించకపొవడంతో సంవత్సరం, సంవత్సరానికి ఫిజు బకాయిలు పెరిగిపొతుండంతో ఫిజులు చెల్లించాలని తల్లిదండ్రులను వేధిస్తున్నారన్నారు. కనుక పిల్లల వివరాలను అన్ లైన్ లో నమోదు చెసి వారి భవిష్యత్తును కాపాడాలన్నారు. దళిత అభివృద్ధి శాఖ డైరెక్టర్ కవిత లకు వినతిపత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు భీమ్ శేఖర్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యద్శి పోతరాజు శంకర్, డిబిఎఫ్ జిల్లా కొశాధికారి బెజ్జంకి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ కేసులను పరిష్కరించాలి

న్యాయమూర్తులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయిరమాదేవి జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయిరమాదేవి తెలిపారు. రాష్ట్ర హైకోర్టు సూచనల మేరకు సిద్దిపేట జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయిరమాదేవి న్యాయమూర్తులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పాత కేసులను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు జయప్రసాద్, వినోద్కాంబ్లే, సంతోష్కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## రైతులను రాజును చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదే

**ఎర్రబోలు రాజా రెడ్డి**

సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరి. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ వ్యవసాయం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వ్యవసాయం.

ఇది చరిత్ర పుటల్లో చిరస్థాయిగా మిగిలిపోయే సత్యం

ఉచిత కరెంట్, పండించిన పంటలకు మద్దతు ధర, రైతులకు రుణాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం, ఇంకా చాలా రంగాలలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇవన్నీ కేవలం కాంగ్రెస్ హయాంలోనే సాధ్యమయ్యాయి. TRS పాలనలో "రైతు బంధు" పేరుతో అరకొర నిధులు ఇచ్చారు కానీ వడ్డీ లేని రుణాలు, డ్రిప్పు స్ప్రింక్లర్లు, బోనస్లు, నష్టపరిహారం అన్నీ నిలిపివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో.. ₹21,000 కోట్ల రైతు రుణమాఫీ, 9 రోజుల్లో ₹9,000 కోట్లు రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా, రూపంలో జమ ఇది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వమే చేయగలిగింది.రైతుల పండుగకు కారణమైన ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించండి రైతును రాజు చేయడమే మా కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బాగు శ్రీకాంత్ యాదవ్ మ్యాక రజనీకాంత్ మ్యాకల నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..



## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు.



గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో పోలీస్, నేషనల్ హైవే, మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజీవ్ రహదారి వెంట సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, మూలమలుపుల వద్ద రోడ్డు కనిపించకుండ ఆవరించిన మొక్కలు, చెట్ల పొదలను తొలగించాలని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సులను నిర్వహించాలని సూచించారు. రాజీవ్ రహదారి వెంట రోడ్డు ప్రమాదాలు జరిగే 10 ప్రదేశాలను పోలీస్ శాఖ గుర్తించిందని, పోలీస్, నేషనల్ హైవే మరియు సంబంధిత శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో


ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట బ్లింకర్ లను, స్పీడ్ ఇండికేటర్ సైన్ బోర్డులు, ఏర్పాటు చేయాలని, రోడ్లపై బస్సులు ఆపకుండా చూడాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే సిద్దిపేట, కుకునూరుపల్లి, గజ్వేల్, గౌరారం లాంటి ప్రాంతాలలో జిబ్రా క్రాసింగ్ లను ఏర్పాటు చేసి రోడ్డు దాటడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నిర్వహించిన డ్రగ్ కంట్రోల్ పై నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలో డి అడిక్షన్ సెంటర్ ను సంప్రదించిన బాధితులు వారికి అందించిన కౌన్సిలింగ్ , చికిత్స మరియు నమోదైన కేసులను గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జనసమీకరణ లేని ప్రాంతాల్లో మత్తు పదార్థాలను తీసుకునే అవకాశాలు ఉన్నందున పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ,డిఈ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పోలీస్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల బారిన పడి ఎవరు కూడా వారి జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోకూడాని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.

**సిద్దిపేట పవర్** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సిద్దిపేట ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు కౌన్సిలింగ్ ఇచ్చి బాధితులకు అవగాహన కల్పించే దిశగా 1987 లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకొని, ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక నిరోధక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసలవకుండా వారి జీవితాన్ని ఉన్నత మార్గంలో పయనించేలా చేసుకోవడంతో పాటు వారి స్నేహితులు, శ్రేయోభిలాషులు కూడా సన్మార్గంలో పయనించేలా చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మాదకద్రవ్యాలకు లోనై ఇబ్బందులు పడకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రగ్ అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్, వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. సిపి అనురాధ మాట్లాడుతూ, జిల్లాలో మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోకుండదని, అందులో భాగంగా నేడు వివిధ పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ద్వారా ర్యాలీని నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఎవరు డ్రగ్ ను వాడకూడదని, డ్రగ్ ఫ్రీ దేశంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.






# గోల్కొండపై తొలి బోనం..
# ఆషాఢ బోనాలకు భక్తి శోభా ఆరంభం!

- **గోల్కొండ కోటపై జగదాంబిక ఎల్లమ్మకు తొలి బోనం**
- **ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ**
- **పోతరాజులు, నృత్య బృందాలతో ఊరేగింపు.. భక్తి శోభతో బోనాల ఆరంభం**

**హైదరాబాద్ జూన్ 26(సిద్దిపేట పవర్):**

ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు నేడు (గురువారం) నుండి ఘనంగా ప్రారంభంకానున్నాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో జరిగే తొలి బోనం తో ఈ ఉత్సవాలకు తెరలేచింది. ఉత్సవాల్లో భాగంగా లంగర్ హౌస్ చౌరస్తాలో నిర్వహించే కార్యక్రమంలో ప్రభుత్వం తరపున శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొని బోనాలకు అధికారికంగా ప్రారంభం పలుకనున్నారు.

ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. అనంతరం పోతరాజులు, నృత్య బృందాలతో పాటు తొట్టెల ఊరేగింపుతో గోల్కొండ కోటకు ఉత్సాహభరితమైన ర్యాలీ నిర్వహిస్తారు. గోల్కొండలోని పూజారి ఇంటి వద్ద ఉత్సవ విగ్రహాలను ఆభరణాలతో అలంకరించిన తరువాత, గోల్కొండ కోటపై ఉన్న ఆలయం వరకు ఊరేగింపు కొనసాగుతుంది. అక్కడ తొట్టెల సమర్పణతో మొదటి బోనం పూజ ముగుస్తుంది. ఇక



బోనాల ప్రారంభానికి ముందురోజు అమావాస్యను పురస్కరించుకొని బుధవారం మహిళలు గోల్కొండ కోట మెట్ల వద్ద బొట్లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవాలకు ముందురోజు మెట్ల పూజ నిర్వహించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది.




## మత్తుకు బానిస అయితే జీవితం చిత్తు

**ఇబ్రహీంనగర్ పాఠశాల లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ**

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:** మాదకద్రవ్యాలకు బానిసై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల ఇబ్రహీం నగర్ ప్రిన్సిపల్ సతీష్ కుమార్ సూచించారు. మాదకద్రవ్యాల నిరోధక అక్రమ రవాణాపై అవేర్నెస్ వీక్ లో భాగంగా ఇబ్రహీం నగర్ లోని ఆదర్శ పాఠశాల నుండి బస్టాండ్ వరకు విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయ బృందం ప్రిన్సిపాల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని మత్తు పదార్థాల నివారణకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని సూచించారు.



## మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:** మత్తు పదార్థాలకు యువత ఎటువంటి పరిస్థితుల్లోనూ బానిసలు కావద్దని, వాటి జోలికి వెళితే జీవితం కుటుంబం మొత్తం చిన్నాభిన్నమవుతుందని సిద్దిపేట ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిసిఇ ఆదేశాలతో ఎన్ఎస్ఎస్, ఎన్సిసి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు "జీవితం ముద్దు - మత్తు పదార్థాలు వద్దు", "సే ఎస్ టు లైఫ్ - సే నో టు డ్రగ్స్" వంటి నినాదాలతో కళాశాల నుండి టిఎచ్ఆర్ నగర్ వరకు ర్యాలీ నిర్వహించారని. యువతను మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులతో కలిసి మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేశారు. మత్తు వ్యసనాలు వ్యక్తిగతంగా మాత్రమే కాదు, కుటుంబాలపై, సమాజంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయని వారు వ్యాఖ్యానించారు. ప్రభుత్వం చేపట్టిన డ్రగ్ ఫ్రీ తెలంగాణ లక్ష్యాన్ని సాధించడంలో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందని స్పష్టంచేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. జీవన్ కుమార్ నేతృత్వం వహించగా, వైస్ ప్రిన్సిపాల్ డా. జి. శ్యాము, హెల్త్ అండ్ హైజిన్ విభాగాధిపతి డా. శ్వేత, కోఆర్డినేటర్ డా. కే. స్రవంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. సామ సువర్ణాదేవి, దోస్త్ కోఆర్డినేటర్ డి. కిషోర్, కామర్స్ విభాగాధిపతి ఎం. హరిప్రసాద్, ఎన్సీసీ కేర్ టేకర్ డా. ఎస్. స్వప్న, బోధనేతర సిబ్బంది శ్రీనివాస్, ఇలియాజ్, సత్యనారాయణ, శ్రీకాంత్, లహరి తదితరులు పాల్గొన్నారు.







## ఘనంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

- **గజ్వేల్ ఏసిపి నరసింహులు గజ్వేల్ ఇన్స్పెక్టర్లు సైదా ముత్యం రాజు**
- **యువత గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదు**
- **ప్రజలు సైబర్ నేరాల పైన అవగాహన కలిగి ఉండాలి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** ప్రజ్ఞాపూర్ బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో కలసి ప్రజ్ఞాపూర్ చౌరస్తా, గజ్వేల్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు.గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం ముఖ్యంగా యువత ఆనందం కొరకు అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి.గజ్వేల్ ఏసిపి నరసింహులు మాట్లాడుతూ అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. నేర రహిత సమాజం గురించి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. డ్రగ్ రహిత సమాజం మన అందరి బాధ్యత,మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత, డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం, మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎవరైనా గంజాయి తీసుకున్న, లేక గంజాయి డ్రగ్స్ కలిగి ఉన్నట్టు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కాల్ చేసి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్లు సైదా, ముత్యం రాజు ట్రాఫిక్ సిఐ మురళి. ఎక్సైజ్ ఎస్ఐలు శ్రీనివాస్ సాయి కృష్ణ ప్రజ్ఞాపూర్ బాయ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ అనురాధ గర్ల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ శారద పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మహిళా సంఘాలకు పెద్దపిట్ట

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

జగదేవపూర్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సంఘం పధాదికారుల రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఇందులో భాగంగా ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా మహిళా సంఘాలకు మహిళా భవనాలు,క్యాంటీన్లు, మహిళాశక్తి బజార్లు, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు స్వయం ఉపాధి కల్పించేందుకు మహిళలకు సోలార్ పవర్ ప్లాంట్లు,మొబైల్ షాప్ లు, ఫిష్ రీటెయిల్స్ సెంటర్లు పెట్రోల్ బంకులు ఇవన్నీ ఇచ్చి వాళ్ళు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని చెప్పడం జరిగింది అదేవిధంగా మహిళా సంఘాలకు పెద్దపీట వేయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం నుండి వచ్చిన నూతన కార్యవర్గానికి రాష్ట్ర సిఆర్పి లైన జయలక్ష్మి,అరుణ,ఎలిజబెతులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సంఘాలు ఎప్పుడు మొదలయినాయి సంఘాల యొక్క కార్యక్రమాలు ఏంటి సంఘాలు ఏ విధంగా నిర్వహించుకోవాలి సంఘాల కట్టుబాట్లు ఏంటి సంఘాల నుండి వచ్చే లాభాలేంటి సంఘంలో ఉండడం వల్ల లాభాలు ఏమిటి? సంఘం మహిళలకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అనేది ఆటపాటలతో వాళ్లకు వారి యొక్క బాధ్యతలను విధులను చేయకూడని పనులను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం కిరణ్ అందరు సీసీలు మరియు మండల సమాఖ్య సిబ్బంధి మరియు 37 గ్రామ సంఘాల పదాధికారులు పాల్గొన్నారు.

